విద్యుత్ రంగంలో ఏపీని దేశంలోనే అగ్రగామిగా

# నిలుపుతాం

◆ ఏపీలో పెట్టుబడి పెట్టే పారిశ్రామికవేత్తలకు వెన్నుదన్నుగా నిలుస్తాం

◆ విద్యుత్ పెట్టుబడిదారుల సమీక్ష సమావేశంలో మంత్రి గొట్టిపాటి ప్రకటన



**అమరావతి, అక్టోబర్ 3 ( నవభూమి)** రంగంలో ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే నెంబర్ వన్ స్టేట్ గా నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. బుధవారం సచివాలయంలో విద్యుత్ రంగానికి సంబంధించిన ప్రైవేటే విద్యుత్ ఉత్పత్తి సంస్థల అధిపతులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దేశంలోని ప్రతిష్ఠాత్మక అన్నీ పునరుత్పాదక విద్యుత్ సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశంలో ఏపీ జెన్ కో ఎండీ చక్రధర్ బాబు, ఏపీ ట్రాన్స్ కో జేఎండీ కీర్తి చేకూరి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ. ప్రైవేట్ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు తమ దృష్టికి తీసుకుని వచ్చిన అన్నీ సమస్యలను కచ్చితంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా విద్యుత్ రంగం అనేక సమస్యలను ఎదుర్కొంటుందని అన్నారు. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. విద్యుత్ రంగంలో పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులు, విద్యుత్ ఉత్పత్తి సంస్థల కోసం 24 గంటలు తలుపులు తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ముందుకు వెళ్తున్నారని, ఈ విషయం గతంలోనే గుజరాత్ వేదికగా జరిగిన



పెట్టుబడిదారుల సదస్సులో ప్రకటించినట్లు గుర్తు చేశారు. దీనిలో భాగంగానే పెట్టుబడిదారులతో సమావేశం నిర్వహించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ముందడుగు పడిందని తెలిపారు. ఈ సమావేశంలో పెట్టుబడిదారులు లేవనెత్తిన జనరేషన్ బేస్డ్ ఇన్సెన్టీవ్స్ (జీబీఐ), లేట్ పేమెంట్ సర్ చార్జ్ (ఎల్పీఎస్), ట్యాక్స్ పాస్ థ్రూ (టీపీటీ), క్యాపాసిటీ యుటిలైజేషన్ ఫ్యాక్టర్ (సీయూఎఫ్) తదితర సమస్యలపై మంత్రి మాట్లాడుతూ.. వీటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు . గత ఐదేళ్ల తరువాత మొట్టమొదటి సారి విద్యుత్ ఉత్పత్తి దారులతో కూటమి ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించడం పై పెట్టుబడిదారులు హర్షం వ్యక్తం చేశారు. పెట్టుబడిదారుల సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన భరోసా, భవిష్యత్తులో పెట్టుబడి పెట్టేందుకు మనోధైర్యాన్ని నింపిందని వివిధ కంపెనీల ప్రతినిధులు ప్రకటించారు.






నవభూమి

జిల్లా అనుబంధం

04 అక్టోబర్,2024 శుక్రవారం | పేజీలు:5

www.epaper.navabhoomi.in

షరతుల పేరిట రద్దు చేసిన రేషన్ కార్డులను

# పునరుద్ధరణ చేయాలి




◆ ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కమిటీ

**రంపచోడవరం నవభూమి న్యూస్ :-** అడ్డతీగల మండలం దుప్పులపాలెం గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు కారు. అరుణ కుమారి ఆధ్వర్యంలో "ఆదివాసీ సంక్షేమ పరిషత్"(274/16) సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల. బాబురావు మాట్లాడుతూ గత ప్రభుత్వం షరతుల పేరిట ఆదివాసీ రైతుల రేషన్ కార్డులు తొలగించడం జరిగిందని, అందువల్ల ఆదివాసీ రైతులకు చాలా నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం - సంక్షేమ పథకాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేసారు. ఆదివాసీ ప్రాంతంలో ఎక్కువ భూమిని రైతులు కల్గి ఉన్నప్పటికీ వారు వర్షధారంపై ఆధారపడి వ్యవసాయం చేస్తారని, వర్షాలు ఎక్కువగా కురిస్తే భూమి ఊటలతో పంట నష్టం జరుగుతుందని , వర్షం కురవకపోతే పంటలు ఎండి నష్టం జరుగుతుందని, ఏ విధంగా చూసిన ఆదివాసీ రైతులు నష్ట పోతున్నారని అయన అన్నారు. ఎప్పటికైనా మంచి రోజులు వస్తాయనే ఆశతో మరియు బ్రతుకుదెరువు కోసం వ్యవసాయం చెయ్యక తప్పటం లేదని, కావున ప్రస్తుత ప్రభుత్వం ఆదివాసీ రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని, గత ప్రభుత్వం విధించిన షరతులన్ని ఎత్తివేసి మునుపటి మాదిరిగా ఆదివాసీ రైతులకు అన్ని అవకాశాలకు అర్హత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు ఫీఠ. ప్రసాద్,మోడిద. నూకరాజు, ముర్ల. పురుషోత్తం, రాములు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎంపిడివో.... సునీత శర్మ



**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 3(నవభూమి):** ఇబ్రహీంపట్నం ఎంపీడీవోగా ఇటీవల నూతనంగా నియమితులైన సునీతశర్మ మైలవరం సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాదు మాట్లాడుతూ ముందుగా ఎంపిడిఓ కి శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలన్నారు.

## మాడుగులలో ప్రారంభమైన దసరా ఉత్సవాలు

**మాడుగుల అక్టోబర్ నవభూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో స్థానిక దుర్గాదేవి ఆలయం లో దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ గౌరవ అధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాస రావు దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు నున్నా శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 3 నుంచి 12 వ తేదీ శనివారం వరకు ఈ దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ అర్చకులు నున్నా శ్రీనివాసాచార్యులు తెలిపారు. ఈ దసరా ఉత్సవాలు ఆర్టీసీ సివిల్ మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యం లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ దసరా ఉత్సవాలు జరిగే పది రోజులు , ప్రతి రోజు ప్రత్యేకమైన నాటికలు డ్యాన్సులు మొదలగు కార్యక్రమాలు ఉంటాయని కమిటీ ప్రతినిధులు తెలిపారు.







### అమ్మ ఆశీస్సులతో రాష్ట్రం, ప్రజలందరూ సుఖశాంతులతో

# సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నా

## మాజీ మంత్రి దేవినేని ఉమ



**విజయవాడ, అక్టోబర్ 3(నవభూమి):** దేవి శరన్నవరాత్రుల ప్రారంభోత్సవ సందర్భంగా మొదటి రోజున తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవీనేని ఉమా మహేశ్వర రావు సామాన్య భక్తులతో పాటు వన్ టౌన్ వినాయకుడి గుడిలో పూజలు నిర్వహించి సామాన్య భక్తులతో పాటు ఉచిత దర్శనం క్యూ లైన్ లో అమ్మవారిని దర్శించుకున్నారు గత రెండు దశాబ్దాలుగా శరన్నవరాత్రుల మొదటి రోజు తెదేపా నేత దేవినేని ఉమ ఉచిత క్యూలైన్లో అమ్మవారిని దర్శించుకుంటూ భక్తుల సౌకర్యాలను తెలుసుకోవడం ఆనవాయితీ. అధికారం లో ఉన్నా.. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నా.. మంత్రిగా ఉన్నా.. తెలుగుదేశం పార్టీ నాయకుడిగా ఆయన ఈ ఆనవాయితీ కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కామెంట్స్:– శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం, ప్రభుత్వం భక్తుల సౌకర్యం కోసం అన్ని జాగ్రత్తలు తీసుకొని భక్తిశ్రద్ధలతో ఏర్పాట్లు చేశాయి. గత రెండు దశాబ్దాలుగా ఉచిత దర్శనం క్యూ లైన్ లో భక్తులతో పాటు వారి ఇబ్బందులు తెలుసుకునేందుకు కాలినడకన అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీ. భక్తుల ఇబ్బందులు దేవస్థానం దృష్టికి తీసుకువెళ్ళాం. ఈ సంవత్సరం వచ్చే మార్గంలో మంచినీళ్లు పిల్లల కు పాలు అన్ని ఇస్తున్నారు. శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునే లక్షలాదిమంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలను సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అధికార యంత్రాంగానికి సూచించారు. పది రోజులు దశావతారాల్లో భాగంగా అమ్మవారు ఈరోజు బాలత్రిపుర సుందరి దేవిగా దర్శనమిస్తూ ఆశీస్సులు ఇస్తున్నారు. మొన్న వచ్చిన ఉపద్రవం నుండి అమ్మవారు బెజవాడను కాపాడింది.. మున్నేరు వైరా కట్టలేరు నుండి 11 లక్షల 90 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చినప్పటికీ అమ్మ ఆశీస్సులు కృష్ణమ్మ తల్లి దయతో ఈ ప్రాంత ప్రజలందరూ ముంపు నుంచి బయటపడ్డారు. విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ పది రోజులు ఉచిత క్యూలైన్లో వచ్చే భక్తులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఎటువంటి ఇబ్బందు లేకుండా సదుపాయాలు కల్పించాలి

# రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు
- సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాలన
- చివరి భూములకు సైతం సాగునీరు అందిస్తా
- రైతు ప్రయోజనాలకు పెద్దపీట వేస్తాం
- పలు కుటుంబాలకు పరామర్శ, ఓదార్పు

**పర్చూరు, అక్టోబర్ 3 (నవభూమి)** రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం పలు సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. చిన్నగంజాం మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. పలు కుటుంబాలను పరామర్శించిన ఆయన ధైర్యం చెప్పి ఓదార్చరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పునర్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కంకణం కట్టుకున్నారన్నారు. నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. నూతన పరిశ్రమల ఏర్పాటు కు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపి, పేదరికం లేని సమాజం కోసం పాటుపడుతున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి సీఎం చంద్రబాబు కాలువలు ఆధునికరణ, డ్రైనేజీ మరమ్మత్తులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయల వ్యయంతో సిసి రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే పలుచోట్ల కొమ్మమూరు కాలువలోని గుర్రపు డెక్క, తూటి కాడ తొలగించామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న కాలువ గట్లకు సైతం మరమత్తులు చేశామని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. రైతాంగానికి సాగునీరు అందించేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. చివరి ఆయకట్టు భూములకు సైతం నీరు అందిస్తామన్నారు. అన్నదాతలకు ఎరువులు కొరత లేకుండా అందజేశామన్నారు. రైతాంగానికి ఏ ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. రైతాంగానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. పలు కుటుంబాలకు పరామర్శ చిన్నగంజాం మండలంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరామర్శించారు. ఆయా కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆవులదొడ్డిగొల్లపాలెం కు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్లమూడి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కోడూరివారి పాలెం, కాటంవారిపాలెంలకు చెందిన పలు కుటుంబాలను ఎమ్మెల్యే ఏలూరి పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.







# వరద బాధితులకు నిత్యావసర కిట్స్ పంపిణీ

### కిట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు




**మైలవరం, అక్టోబర్ 3(నవ భూమి):** మైలవరం నియోజకవర్గంలోని వరద బాధితులకు సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీలో వరద బాధిత కుటుంబాలకు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు నిత్యవసర వస్తువుల కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఎస్.బి.ఐ కార్డ్ అండ్ పేమెంట్ సర్వీసెస్ లిమిటెడ్, రౌండ్ టేబుల్ ఇండియా ట్రస్ట్ వారి సంయుక్త సౌజన్యంతో బాధిత కుటుంబాలకు చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో వరద ఉధృతిని చవిచూశామన్నారు. కృష్ణమ్మకు ఎగువన వరదలు, తీవ్ర వర్షపాతం, నియోజకవర్గంలో 50 పైగా చెరువుల కట్టలు ఒక్కసారిగా తెగటం, కవులూరు వద్ద బీడీసీ కరకట్ట తెగి భారీ గండ్లు పడటంతో వరద నీరు జనావాసాల్లో ముంచెత్తిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు స్వయంగా జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీలో వరద నీటిలో నడిచి బాధితులకు అండగా నిలబడ్డారన్నారు. వైఎస్సార్ కాలనీ అంటే తన కుటుంబంలా సీఎం చంద్రబాబు భావించారన్నారు. ఏపీలోని వివిధ ప్రాంతాల నుంచి ఆహార పదార్థాలు రప్పించి వాటిని సకాలంలో బాధితులకు అందజేశారన్నారు. దేశ చరిత్రలోనే లేని విధంగా ఒక్క సీఎం రూ.600 కోట్ల విపత్తు సాయాన్ని విడుదల చేశారన్నారు. పంట నష్ట పరిహారం కూడా విడుదల చేసి రైతులను ఆదుకున్నారన్నారు. ప్రకృతి ప్రకోపం వల్ల ఇంతటి విధ్వంసం జరిగిందని, మహాకూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో త్వరగా ఉపశమనం కలిగిందన్నారు. ఇప్పటికే ప్రకృతి విపత్తు సాయాన్ని నేరుగా బాధితుల ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా రావలసిన వారికి త్వరలోనే సాయం అందుతుందన్నారు. టీడీపీ బొమ్మసాని సుబ్బారావు కూడా జ్వరంతో బాధపడుతున్నప్పటికీ బాధితులకు సేవలు అందించారన్నారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి వైసీపీ నాయకుడు జామి చిన్న

**మాడుగుల అక్టోబర్ 3 నవభూమి** మండలంలో కింతలి గ్రామ పంచాయతీ కి చెందిన వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జామి చిన్న గురువారం భారతీయ జనతా పార్టీలో పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ సమక్షంలో ఎమ్.కోడూరు కోపరేటివ్ అధ్యక్షులు గొల్లవిల్లి రాజేష్ అధ్వర్యంలో చేరారు. కింతలి గ్రామానికి చెందిన చిన్న గత పంచాయితీ ఎన్నికల్లో అతి తక్కువ ఓట్ల తో ఓటమి చెందారు. అయిన నిరుత్సాహం చెందకుండా ప్రజలకు సేవలందిస్తున్నారు. దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ పరిపాలన నచ్చి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ సమక్షం లో బీజేపి లో చేరినట్టు చిన్న తెలిపారు. మండలం లోని గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు పరమేశ్వర రావు బీజేపీ మండల నాయకులు కర్రి వరహాల రాజు తదితరులు పాల్గొన్నారు.



### విద్యుత్ పునఃరుద్ధరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన

# గన్నవరం, చింతలపూడి

- ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, సొంగా రోషన్ కుమార్
- గ్రామాల అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వం నుండి ఈ స్కీమ్ తీసుకువచ్చిన
- ముఖ్యమంత్రి ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే యార్లగడ్డ





**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 3 :** బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో విద్యుత్ పునఃరుద్ధరణ (రీ వ్యాపుడు డిస్ట్రిబ్యూషన్ సెక్టర్) స్కిమ్ ద్వారా సుమారు 86లక్షల నిధులతో చేపట్టిన కార్యక్రమాన్ని గన్నవరం, చింతలపూడి ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, సొంగా రోషన్ కుమార్ కలిసి పూజలు చేసి పనులు ప్రారంభించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ పురాతన కాలం నుండి వున్న విద్యుత్ స్థంబాలను 50సం లు పైబడి వున్న విద్యుత్ తీగలు మార్చి కొత్త వాటిని వేయటం, గ్రామంలో త్రీ ఫేస్ కరెంటు 24గంటల విద్యుత్ సదుపాయం, వ్యవసాయవిద్యుత్, గృహ సముదాయానికి వేరు వేరుగా సరఫరా చేసే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం నుండి ఈ స్కీమ్ తీసుకువచ్చి గ్రామాల అభివృద్ధికి ముందుచూపుతో కూటమి ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదములు తెలియజేసారు. కొత్త వేలేరు గ్రామం ఎర్పాడి 105 సంవత్సరాలు గడిచిన నేటికీ తారు రోడ్డు వేసుకోలేక పోయామని, నూజివీడు నియోజకవర్గంలో ఉండగా, ఒక్కసారి గన్నవరం నియోజకవర్గంలో రెండు సార్లు ఆర్ అండ్ బి రోడ్డుకు తెలుగుదేశం ప్రభుత్వంలోనే నిధులు మంజూరు కావడంతో పనులు మొదలు పెట్టిన తదుపరి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 4కోట్ల 35లక్షలు నిధులను రద్దు చేసారు, కొత్త వేలేరు గ్రామానికి న్యాయం జరుగలేదు. ఈ రోజు కొత్త వేలేరు, బీసీ కాలనీ, ఎస్టీ కాలనీ, యర్ర చెరువు, బి సెంటర్, ఎం.ఎన్.కె రోడ్డుకు మండల కేంద్రానికి, వ్యవసాయమార్కెట్ యార్డ్ కు అనుసందనమైన ఈ రోడ్డుకు నిధులు కేటాయించమనికోరుతూ కన్వీనర్ ఆవిర్నని భవానిశంకర్, పార్టీ అధ్యక్షులు కాజా సురేష్, అంగాడల సీతారామయ్య కలిసి రాష్ట్ర రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు ద్వారా శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వేలేరు గ్రామంలోనే నూతనముగా ఎర్పాటు చేసుకున్న టెక్నో ఇన్ఫ్రా రెడీమిక్స్ ఇండస్ట్రీ ని గన్నవరం, దేందులూరు, చింతలపూడి శాసన సభ్యులులైన యార్లగడ్డ వెంకట్రావు, చింతమనేని ప్రభాకర్, సొంగ రోషన్ కుమార్లు కలిసి ప్రారంభించారు. 9 కోట్ల 50 లక్షలుతో నూతన టెక్నాలజీతో ఈ ప్లాట్ నిరంతరం అందరికి అందుబాటులో ఉంటుదని, 50 కిలోమీటర్ల దూరం వరకు కాంక్రిట్ మెటీరియల్ను అందిస్తామని తెలిపారు. టెక్నాలజీ ప్రకారం కంప్యూటరీ కరణ ధ్వారా సమపాళ్లలో, మా వాహనాల ధ్వారానే సమయానికి మెటీరియల్ అందచేస్తామని నిర్వాహకులైన మనోజ్ కుమార్, కృష్ణ, కిరణ్, శ్రీ హేమకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చెల్లమలశెట్టి రమేష్, గుండపనేని ఉమా ప్రసాద్, ఆళ్ళ గోపాలకృష్ణ, ముల్పూరి సాయి కళ్యాణి, వేగిరెడ్డి పాపారావు, బాణావతుల స్వామి, మాజీ ఎంపిటిసి గోళ్ళ శివనాగమల్లెశ్వరరావు, బుర్రే బసవరాజు, శ్రీకాకుళపు భరత్, రాచప్రోలు సతీష్, జాకిర్ కాలం బాషా, షేక్ గౌస్, ధోనవల్లి వంశీ, కోడూరుమోహన్, గోళ్ళ గోపి, మాజీ సర్పంచ్ బి. కుమారి మరియు గ్రామస్థులు మహిళ్ళలు తదితరులు పాల్గొన్నారు.



# కొండకర్లలో గ్రావెల్ దందా



**అచ్యుతాపురం, నవభూమి** మండలంలోని కొండకర్లలో గెడ్డ పోరంబోకు భూమిలో యథేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయి. సర్వే నంబరు 99లోని ప్రభుత్వ భూమిలో ఎక్స్‌కవేటర్‌తో గ్రావెల్ తవ్వి, ట్రాక్టర్లతో తరలించుకుపోతున్నారు. పట్టపగలే గ్రావెల్ తవ్వకాలు, రవాణా జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదు. కొండకర్ల–బంగారయ్య పాలెం మధ్యలో ఇళ్ల స్థలాల వెంచర్ల వెనుక కొండ ఉంది. మెయిన్ రోడ్డు నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో వున్న ఈ ప్రదేశం నుంచి గ్రావెల్ తీసుకెళ్లడానికి తుప్పలు, డొంకలు తొలగించి కచ్చా రహదారి నిర్మించారు. ఇళ్ల పునాదులు కప్పడానికి, ఖాళీ స్థలాలను ఎత్తు చేయడానికి ఈ గ్రావెల్‌ను వినియోగిస్తున్నారు. ట్రాక్టర్ గ్రావెల్ రూ.2 వేలకు విక్రయిస్తున్నట్టు తెలిసింది.

# జాతీయ రహదారి అభ్యంతరాల పరిష్కారంపై ప్రత్యేక ఫోకస్

## కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం అక్టోబర్ 3:(. నవభూమి ప్రతినిధి )** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. జాతీయ రహదారి 216 అభివృద్ధి విస్తరణకు సంబంధించి పాసర్లపూడి మామిడికుదురులలో ఉన్న అభ్యంతరాల పరిష్కారంపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జాతీయ రహదారి పెండింగు సమస్యలు అభ్యంతరాలపై అధికారులతో సమీక్షించారు. రహదారులు భవనాల శాఖ అధికారులు విస్తరణ పనులకు అడ్డంకిగా ఉన్న నిర్మాణాల విలువల గణనను వ్యత్యాసాలు ఉన్నాయేమో అనే కోణంలో మరొకసారి పునః పరిశీలించి తాజాగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జాతీయ రహదారులు భూసేకరణ అధికారులు 2016 సంవత్సరంలో పాసైన అవార్డులకు, 2019లో పాసైన అవార్డులకు భూముల నష్టపరిహారం చెల్లింపులో వ్యత్యాసాలను ఇల్లు, భూములు కోల్పోయిన నిర్వాసితుల కోరిక మేరకు గణించాలని సూచించారు. గెద్దాడ గ్రామంలో రహదారి విస్తరణ పనులకు సంబంధించి బరియల్ గ్రౌండ్ స్థానే వేరే స్థలాన్ని కేటాయించి బరియల్ గ్రౌండ్ నిర్మించాలని ఆదేశించారు. శివకోడు గ్రామంలో జల వనరుల శాఖ లాకు మరియు చాంబర్ రోడ్డు నిర్మాణం మూలంగా దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని వీటిని మరొకసారి స్వయంగా పరిశీలించి తగు చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈనెల 5వ తేదీన ఆర్ అండ్ బి కార్యదర్శి సమావేశానికి నివేదికలు సిద్ధపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, ఆర్డీవో కె. మాధవి, ఆర్ అండ్ బి ఎస్ ఇ .బి రాము, జల వనరుల శాఖ ఈఈ బి శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం

**కోసిగి. అక్టోబర్3 (పనవభూమి )** కోసిగి మండలం పరిధిలోని పలు గ్రామాలలో గురువారం నాడు కెవి పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం సభలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కోసిగి మండలంలోని చిన్న బొంపల్లి, పెద్ద బొంపల్లి, దుద్ధి, గ్రామాల్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ సభలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల అధ్యక్షులు ప్రకాష్ అధ్యక్షతన ఆయా గ్రామాల్లో జరిగిన సభలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి జయరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడడం జరిగింది. కుల వివక్షకు వ్యతిరేకంగా కె.వి.పి.ఎస్ సంఘం ఏర్పడిందని నేటికీ 26 సంవత్సరాలు అయిందని ఈ సంఘం అనుగారినవర్గాల హక్కుల కోసం వారి సంక్షేమం కోసం దళితుల్ని ఐక్యం చేసి పోరాటం నడిపిందని ఆయన అన్నారు అంతే కాకుండా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీల అభ్యున్నతికి ఖర్చు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ముందుగా పెద్ద బొమ్మ పల్లి గ్రామంలో పెద్ద బొంపల్లి గ్రామంలో కెవిపిఎస్ జెండాను ఆ గ్రామ సర్పంచ్ గట్టు భీముడు చిన్న బొంపల్లి గ్రామంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి జయరాజ్ గారు దుద్ధి గ్రామంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి హనుమంతు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మంత్రాలయం మండల నాయకులు అంజి మారెప్ప సురేష్ సి ఐ టి యు కోసిగి మండల కార్యదర్శి రాముడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి వీరేష్ కోసిగి మండల చర్మ కారుల సంఘం నాయకులు జోజి డప్పు కళాకారుల సంఘం నాయకులు ముగ్గురన్న కెవిపిఎస్ మండల నాయకులు ఫిలిప్ దుబ్బన్న శీను మరియప్ప యాకోబ్ నరసన్న ఆంజనేయులు కిష్టప్ప రామలింగడు నరసింహులు ముక్రన్న తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఎమ్. కోటపాడు మండలంలో 80 అడుగుల రోడ్డుకు మాస్టర్ ప్లాన్

**మాడుగుల అక్టోబర్ 4 నవభూమి** మాడుగుల నియోజకవర్గం, కోటపాడు మండలం కేంద్రం నుండి వేచలం, కలిగొట్ల మీదగా వెళ్ళే 80 ఫీట్ రోడ్ యొక్క మాస్టర్ ప్లాన్ వేశారు. ఈ రోడ్డు ద్వారా నియోజక వర్గం లో నాలుగు మండలాలకు విశాఖ పట్నం రోడ్డు ను అనుసంధానం చేసేలా మాస్టర్ ప్లాన్ తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం మాడుగుల మండలం లోని తాటిపర్తి గ్రామంలో టూరిజం హబ్ కొరకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమం లో మాడుగుల నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బండారు సత్యనారాయణమూర్తి మరియు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ , విఎంఆర్డిఎ వీ.సీ విశ్వనాథం మరియు మాజీ శాసన సభ్యులు శ్రీ గవిరెడ్డి రామానాయుడు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పీవీజీ కుమార్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు , ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.









# పరిశుభ్రత సామాజిక బాధ్యత : కలెక్టర్



**పార్వతీపురం నవభూమి** పరిశుభ్రత సామాజికబాధ్యత అని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. బుధవారం పార్వతీపురంలోని ఎస్ఎన్ఎంనగర్ పార్క్‌లో స్వచ్ఛత దివాస్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత గాంధీ చిత్రపటానికి, ఎమ్మెల్యే బోనెల విజ యచంద్రతోపాటు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా స్వచ్ఛభారత్‌లో అందరం భాగస్వాములవుతాని, కలెక్టర్‌తో ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాసరావు, తదితరులు ప్రమాణం చేశారు. అనంతరం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం ముగింపులో భాగంగా ఎస్ఎన్ఎంనగర్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అలాగే పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆలోచనలు బాగుంటాయని కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. బుధవారం పార్వ తీపురం శివారులోగల జట్టు ఆశ్రమంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం నిర్వహించా రు. స్వచ్ఛసుందర పార్వతీపురమే లక్ష్యంగా పనిచేస్తున్న జట్టు ఆశ్రమ నిర్వాహికులు పద్మజకు అభినందించారు. అనంతరం జట్టు ఆశ్రమ విద్యార్థినుల శాస్త్రీయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నాబార్డు డీడీఎం దిలీప్ పాల్గొన్నారు. పార్వతీపురం ఆంధ్రజ్యోతి: ప్రజారోగ్యం కాపాడడంలో పారిశుధ్య కార్మి కులు అందిస్తున్న సేవలు అమోఘమని కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. కలెక్ట రేట్ సమావేశ మందిరంలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ దివస్ నిర్వహించారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీపీవో కె.రామచంద్రరావు, డీఆర్వో జి.కేశనాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు పాల్గొన్నారు.

# హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి

**పార్వతీపురం నవభూమి** హిందూధర్మాన్ని పరిరక్షించాలని ఎమ్మెల్యే బోనెల విజ యచంద్ర పిలుపునిచ్చారు. బుధవారం తిరుపతి వేంకటేశ్వరస్వామి ఆలయంలో గత ప్రభుత్వహయాంలో జరిగిన తప్పులు మన్నించాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌చేపట్టిన ప్రాయశ్చితదీక్షకు మద్దతుగా జనసేననాయకులు పార్వతీపు రంలోని ప్రధాన రహదారి నుంచి పాతబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఫగరుగుబిల్లి: హిందువుల మనోభావాలను దెబ్బతీసే వారికి తగిన శాస్తి తప్పదని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర తెలిపారు. తోటపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో తిరుమల తిరుపతి దేవస్థానంలో గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను మన్నించాలని పూజలు నిర్వహించారు. ఉప ము ఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత దీక్షకు సంఘీభావంగా హోమాలు చేశారు. కార్యక్రమంలో అరకు నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, జనసేన ప్రతినిధి పాలూరు బాబుతో పాటు కురుపాం, పాలకొండ, పార్వతీపురం నియోజకవర్గాల పరిధిలోని కూటమి ప్రతినిధులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ సదస్సుకు డాక్టర్ యర్రంశెట్టికి ఆహ్వానం



**మామిడికుదురు, అక్టోబర్ 3 . నవభూమి ప్రతినిధి.** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని అబుదబిలో నవంబర్ 3 నుంచి 8 వరకూ జరగబోయే నానో స్ట్రక్చర్డ్ మెటీరియల్స్ – నానో 2024 అంతర్జాతీయ 17వ సదస్సుకు మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ విజయ్ సత్య ప్రసాద్ యర్రంశెట్టికి ఆహ్వానం అందింది. ఆ దేశంలోని ప్రఖ్యాత ఖలీఫా సైన్స్, సాంకేతిక విశ్వవిద్యాలయం, నానో స్ట్రక్చర్డ్ మెటీరియల్స్ అంతర్జాతీయ కమిటీ (ఐసీఎన్ఎమ్) సంయుక్త ఆధ్వర్యంలో జరగబోయే ఈ సదస్సులో ఎనిమిది మంది కీ-నోట్ స్పీకర్ల సరసన ఆయనకు బుధవారం రాత్రి అంతర్జాలం ద్వారా కమిటీ జనరల్ చైర్మన్ డాక్టర్ డానియేల్ చోయ్ నుంచి పిలుపు వచ్చినట్లు చెప్పారు. నానో పదార్థాల శక్తి, ఫోటోన్, ఎలక్ట్రానిక్ అప్లికేషన్స్ పై ప్రసంగించాలని ఆయనకు సూచించినట్లు చెప్పారు. గతంలో తాను ఐఎన్ఎస్సీ ద్వారా సమర్పించిన 'నానో పదార్థాలు' పరిశోధన పత్రంను విశ్లేషణ చేసిన ఆ కమిటీ సభ్యులు తనకి ఈ అవకాశం కల్పించినట్లు చెప్పారు. అలాగే తెలంగాణా, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు భౌతిక, ఎలక్ట్రానిక్స్ విభాగంలో డిజిటల్ ప్రిన్సిపుల్స్, విద్యుత్, అయస్కాంత, ప్రాథమిక ఎలక్ట్రానిక్స్, ఆధునిక భౌతిక శాస్త్రం, వేవ్ ఆప్టిక్స్, డిజిటల్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ అప్లయిన్సెస్, ఎలిమెంట్స్ ఆఫ్ మోడరన్ ఫిజిక్స్, నానో సైన్స్, ఎన్విరాన్ మెంటల్ సైన్స్ లాంటి పుస్తకాలను రచించిన అనుభవం ఆయనను ఈ ఎంపికకు దోహదం చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయనను ప్రిన్సిపాల్ డి.వి.వి.సత్యనారాయణ, మోకా రంగారావు . దీప్తి విద్యాసంస్థల అధ్యాపకులు తదితరులు అభినందించారు.

# ఎమ్. కోడూరు మోద కొండమ్మ వారికి అర కిలో వెండి ఆభరణాలు అందజేత



**మాడుగుల అక్టోబర్ 4 నవ భూమి** మండలం లోని ఎమ్.కోడూరు గ్రామ దేవత శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి గురువారం అర కిలో వెండి తో తయారు చేసిన విష్ణు చక్రం , త్రిశూలం లను గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు చేతులు మీదుగా అమ్మవారికి అలంకరించారు.గ్రామానికి చెందిన సేనాపతి గణేష్ , నానుబిల్లి శ్రీను , పడాల శ్రీనివాసరావు ముగ్గురు అర కిలో వెండి తో తయారు చేసిన అభరణాలను సర్పంచ్ సంజీవరావు కు అందజేశారు.ఈ కార్యక్రమం లో పడాల అప్పల నాయుడు, ముమ్మిన రమణ బాబు, పడాల అప్పల రాజు చింతా నారాయణ మూర్తి, పోతిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి రామానాయుడికి అభినందనలు

**అమలాపురం రూరల్ (నవభూమి)** భారీ నీటి పారుదల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు విజయవాడ క్యాంప్ కార్యాలయం లో కలిసి. వరదల సమయం లో మీరు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి మీరు అందించినసేవలు సేసిన సందర్భంగా అభినందనలు తెలియజేసరి కార్యక్రమంలో తెలిపిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెచ్చేట్టి చంద్రమౌళి. టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, అయిత బత్తుల అజయ్, కుంచె ఎంకన్న బాబు, గెద్దయ్య,ఈతకోట నాగేశ్వరావు, నామాడి తారక్, అంబేద్కర్, తదితరులు మంత్రితో పాల్గొన్నారు



# పంగులూరు ఎంపీడీవోగా స్వరూప రాణి..బాధ్యతలు స్వీకరణ



**పంగులూరు, అక్టోబర్ 3 (నవభూమి)** పంగులూరు మండల పరిషత్ ఎంపీడీవో గా స్వరూప రాణి గురువారం కార్యాలయం నందు నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈమె సాధారణ బదిలీల్లో భాగంగా చిన్నగంజాం నుండి పంగులూరు కు వచ్చారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీడీవో స్వరూప రాణి మాట్లాడుతూ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆమె చెప్పారు.

# పంగులూరు తాసిల్దార్‌గా సింగారావు... బాధ్యతలు స్వీకరణ



**పంగులూరు, అక్టోబర్ 3 ( నవభూమి)** పంగులూరు తాసిల్దార్ గా పనిచేసిన నాగరాజ సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ అయిన నేపథ్యంలో ఆయన స్థానంలో గురువారం సింగారావు నూతన తాసిల్దార్ గా కార్యాలయం నందు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది ఆయనను సాదరంగా ఆహ్వానించి అభినందనలు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని తాసిల్దార్ సింగారావు పేర్కొన్నారు. భూముల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తానని ఆయన చెప్పారు.

# పిడుగుపాటుకు బిటెక్ విద్యార్థిని మృతి



**చీరాల, అక్టోబర్ 3 (నవభూమి )** పాత చీరాలలో గురువారం విషాదం చోటు చేసుకుంది. బాపట్లలోని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న తులసి దసరా సెలవులు కావడంతో పాత చీరాలలో ఉన్న తన అమ్మమ్మ వద్దకు వచ్చింది. అయితే వర్షం పడుతున్న సమయంలో మేడ పైకి వెళ్లిన తులసిపై మృత్యువు కబలించింది. ఆమెపై ఒక్కసారిగా పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది. అల్లారు ముద్దుగా పెంచుకున్న తమ కూతురు వివిధ జీవిగా పడి ఉండటంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. ఒకసారి లేమ్మా అంటూ ఆ తల్లిదండ్రులు రోదించిన తీరు అందరిని కలిచి వేసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.

# పర్యాటక అక్రమాలపై మరో కమిటీ

**విశాఖపట్నం, నవభూమి.** జిల్లాలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) లీజులు, వివిధ ప్రాజెక్టుల నిర్వహణలో లోపాలపై విచారణ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మరో విజిలెన్స్ కమిటీని నియమించింది. ఐదుగురు సభ్యులతో కూడిన ఈకమిటీ గురువారం విశాఖపట్నం రానుంది.విశాఖ-భీమిలి మార్గంలో తొట్లకొండ వద్ద గల బే వాచ్, రుషికొండలో రెస్టారెంట్, భీమిలి సమీపాన కంటెయినర్ రెస్టారెంట్ మేర్లిన్ కేఫ్, బ్లూ ఫ్లాగ్ బీచ్ నిర్వహణ తదితరాలపై తీవ్ర ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. బే వాచ్‌ను ఏపీటీడీసీ ఒకరికి లీజుకు ఇస్తే దానిని వైసీపీ నాయకులు హస్తగతం చేసుకొని, సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన విషయం వెలుగులోకి వచ్చింది. అదేవిధంగా ఏపీటీడీసీ తీసుకున్న మద్యం లైసెన్స్‌తో వేరే వారు విక్రయాలు చేస్తున్న సంగతి బయటపడింది. మేర్లిన్ కేఫ్ కోటి రూపాయలకు పైగా అద్దె బకాయి ఉన్నా చర్యలు తీసుకోని విషయం తేటతెల్లమైంది. బ్లూ ఫ్లాగ్ బీచ్ నిర్వహణ సరిగా లేదని ఆరోపణలు వచ్చాయి.

# ఎంపీడీవో సురేష్ బాబు సేవలు అభినందనీయం



**కొరిశపాడు, అక్టోబర్ 3 ( నవభూమి)** కొరిసపాడు మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో గా పనిచేసిన సురేష్ బాబు సంతనూతలపాడు కు బదిలీ అయిన నేపథ్యంలో గురువారం సెక్రటరీలు, ఏవో, సిబ్బంది ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్ బాబు మాట్లాడుతూ మండలంలో ఎంపీడీవో గా పని చేయటం సంతృప్తినిచ్చిందని అన్నారు. సెక్రటరీలు, సిబ్బంది తనకు పూర్తిస్థాయిలో సహకరించారని సురేష్ బాబు తెలియచేశారు. వారి సహకారంతోనే సుపరిపాలన అందించినట్లు ఆయన చెప్పారు.

# అన్న క్యాంటీన్లో 600 మందికి పుట్టినరోజు భోజనాలు



**అద్దంకి, అక్టోబర్ 3 (నవభూమి)** అద్దంకి మండలం కొంగపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి శ్రీనివాసరావు గురువారం అద్దంకిలోని అన్న క్యాంటీన్ నందు 600 మందికి భోజనాలను ఉచితంగా అందించారు. అన్న క్యాంటీన్లో పేదలకు ఉచితంగా భోజనం అందించటం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. పేదలకు సేవ చేసే భాగ్యం కలగటం ఆనందంగా ఉందని శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా తమకు భోజనం అందించిన శ్రీనివాసరావుకు పలువురు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధిపై ఓఎన్జిసి అధికారులతో ఎమ్మెల్యే దేవా వర ప్రసాద్ చర్చించారు

**మామిడికుదురు . అక్టోబర్3. నవభూమి.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం ఎమ్మెల్యే దేవ. వర ప్రసాద్ రాజమండ్రి %శీఅస్త్రష% కార్యాలయంలో గురువారం ఈ డి ఆసెట్ మేనేజర్ తో సమావేశమై రాజోలు అభివృద్ధిపై చర్చించారు. అనంతరం నియోజకవర్గానికి ఇప్పటివరకు ఓఎన్జిసి వారు ఏపి అభివృద్ధి పనులు చేశారు దానిపై పూర్తి సమగ్ర సమాచారం ఇవ్వాలని అలాగే రాజోలు నియోజకవర్గానికి ఐదు కోట్ల రూపాయలతో ర్యాఫీడ్ స్టాండ్ ఫిల్టర్ వాటర్ ప్రాజెక్ట్ మంజూరు చేయాలని కోరారు ఓ ఎన్ జి సి అధికారులు స్పందించి మంజూరు చేస్తామని అన్నారు. అలాగే రాజు నియోజకవర్గంలోని గౌరవ సర్పంచులు ఇతర ప్రజాప్రతినిధులతో మీటింగ్ నిర్వహించడం కోసం వారం రోజుల్లో ఓఎన్జిసి అధికారులను నియోజకవర్గానికి రావాలని ఎమ్మెల్యే దేవర ప్రసాద్ ఆహ్వానించారు.. అని ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఓ ఎన్ జి సి అధికారులు రాష్ట్ర మార్భొడ్ డైరెక్టర్ పెద్దకాపు తదితరులు పాల్గొన్నారు.

